తేది:01.07.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలో వన మహోత్సవ - 2017ను పురస్కరించుకుని వనం-మనం కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. వర్శిటీ వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు ప్రధానమైనది చెట్టు అని, ఈ చెట్ల పెంపకం తరతరాలుగా మనం అనుసరిస్తూ వస్తున్న పనులలో భాగమన్నారు. చెట్ల పెంపకం వలన వర్షాభావంతో పాటు అనేక రకాల పండ్లు, పూలు, బెరడు, వంటచెరుకుగా అందించడంతో పాటు చూపరులకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తుందని, ఇటువంటి మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో పల్లె ప్రజలు చెట్ల నీడన సేద తీరేవారని, అంతేకాక కొన్ని పల్లె ప్రాంతాల్లో విద్యాభ్యాసానికి నిలయాలుగా కూడా ఉపయోగపడేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియం గారు, రిజిస్ట్రార్ ఆచార్య టి.తిరుపతిరావు గారు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచలయ్యలతో పాటు వర్శిటీ అధ్యాపక సిబ్బంది పాల్గొని మొక్కలను నాటారు.



